క్లుప్తంగా

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్..

గార్ల: 'విరిగిన విద్యుత్‌స్తంభం' అనే శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ ఏఈ మహేంద్ర బాబు స్పందించారు. మండలంలోని ముల్కనూరు గ్రామంలో చెట్టును కొడుతుండగా విద్యుత్‌స్తంభం విరిగిపోవడంతో 3రోజులుగా గ్రామంలోని కొన్ని వార్డుల్లో విద్యుత్‌సరఫరా నిలిపోయింది. ఈమేరకు ఏఈ స్పందించి విద్యుత్ సిబ్బంది ద్వారా కొత్త స్తంభం ఏర్పాటు చేసి గ్రామంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

అనుమతి లేకుండా పార్టీలో చేరితే గుర్తింపు ఉండదు



గూడూరు: ఎమ్మెల్యే అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పుకునే ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎలాంటి గుర్తింపు ఉండదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో చేరాలనుకునే వారు జిల్లా పార్టీ, ఎమ్మెల్యే, స్థానిక నాయకుల అనుమతి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, మధుగౌడ్, నరేష్‌రెడ్డి, వీరస్వామి, రసూల్, యాకయ్య, రవిసింగ్ రాథోడ్, శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ

తొర్రూరు: ఆస్తి పన్ను బకాయిలపై 90శాతం వడ్డీ మాఫీ చేయనున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. డప్పు చప్పుళ్ల నడుమ ఆస్తి పన్ను వసూళ్లపై అవగాహన కల్పించడంతో పాటు భారీ బకాయిదారుల ఇళ్లను సీజ్ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయి కలిగిన వారు 10శాతం వడ్డీతో చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్లు దేవేందర్, పట్టాభి, నవీన్, ఉపేంద్రలు పాల్గొన్నారు.

చట్టాలను రక్షించుకోవాలి

మరిపెడ: భవన నిర్మాణ కార్మికులు సమగ్ర చట్టాలను రక్షించుకోవాలని తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. మరిపెడలో సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, ఉప్పలయ్య, బండ వీరస్వామి, ముత్తయ్య, యాదగిరి, ఎల్లయ్య, భిక్షం, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు శుభాకాంక్షలు

మరిపెడ: జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బి.కళావతిబాయిని మరిపెడ మండల, గ్రామీణ వైద్యులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ వైద్యుడు బీఎస్ రాజు, శంకర్, కళాధర్, వెంకన్న ఉన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రారంభం

జిల్లా వ్యాప్తంగా సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులను తనిఖీ చేసిన తర్వాతనే సెంటర్‌లోకి పంపించారు. కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని పోలీసులు తెలిపారు. సెంటర్‌కు దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయించారు.

- సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: మాటేడు పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ సురేష్



కురవి: సెంటర్ వద్ద విద్యార్థిని చెక్ చేస్తున్న కానిస్టేబుల్



బయ్యారం: పరీక్షకు వెళ్లే ముందు విజయ సంకేతం చూపుతున్న విద్యార్థినులు



నెల్లికుదురు: విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు



కేసముద్రం: ఇనుగుర్తి జెడ్పీ హైస్కూల్ వద్ద తనిఖీ చేస్తున్న అధికారులు



దంతాలపల్లి: విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు



డోర్నకల్: జెడ్పీహెచ్ఎస్ సెంటర్ వద్ద విద్యార్థుల సందడి



గార్ల: ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు



గూడూరు: పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థినులు



పెద్దవంగర: పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు



కేసముద్రం: కల్వల జెడ్పీహైస్కూల్ సెంటర్ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై వంశీధర్

ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు

నెహ్రూసెంటర్: ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం నాయకుడు వెంకటయ్య ద్వితీయ వర్ధంతి సభను సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీనవర్గాల ప్రజలు సమస్యలపై పోరాటాలు చేస్తేనే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. సభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, మహేష్, ఉపేందర్, రాంమ్మూర్తి, శ్రీనివాస్, నాగన్న పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధి నివారణకు చర్యలు

తొర్రూరు రూరల్: కుష్ఠు వ్యాధి నివారణకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో కుష్ఠు వ్యాధి నిర్ధారణకు ఇంటింటి సర్వే నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఉన్న 77,394 కుటుంబాలకు గాను ఇప్పటి వరకు 43,944 కుటుంబాలను పరీక్షించామని, అందులో 317 మందికి కుష్ఠు వ్యాధిగ్రస్తులుగా గుర్తించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్‌కుమార్, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో ఎరుకలకు నామినేటెడ్ పదవుల్లో సముచితస్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరస్వామి కోరారు. సోమవారం సంఘం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



డోర్నకల్: మాట్లాడుతున్న సీడీపీఓ ఎల్లమ్మ



మహబూబాబాద్ అర్బన్: అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

డోర్నకల్: చిరుధాన్యాల వంటకాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎల్లమ్మ తెలిపారు. స్థానిక సుభాష్‌వీధిలో సోమవారం నిర్వహించిన 6వ పోషణ పక్వాడ కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శారద, గోపమ్మ, వైదునిసాబేగం, వెంకటలక్ష్మి, వెంకటరమణ, సంపూర్ణ, రమణమ్మ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

మహబూబాబాద్ అర్బన్: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మవతి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మానుకోట మున్సిపల్ పరిధిలోని గాంధీపురం నాల్గో వార్డులో సోమవారం అంగన్‌వాడీ సెంటర్, పంటపొలాల్లో మహిళలకు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషణ పక్షంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నజీమా, స్వప్న, ఆశవర్కర్ సైదమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

గూడూరు: పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటారని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండలంలోని చిర్రకుంటతండా, బొద్దుగొండ, పలు గ్రామాలలో సోమవారం పోషణమాస పక్వాడపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు ముమ్మరం

డోర్నకల్: ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు ముల్కలపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తోపాటు రెవెన్యూ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రెండు జిల్లాల సరిహద్దుల్లో సోమవారం చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కె.కృష్ణవేణి, ఎస్సై సంతోష్‌రావు, ఎంపీడీఓ మంగీలాల్ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలను పర్యవేక్షించారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మపాలెం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు.

దంతాలపల్లి: దంతాలపల్లి, సూర్యాపేట ప్రధాన రహదారిపై సోమవారం తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.



డోర్నకల్: కారు తనిఖీ చేస్తున్న తహసీల్దార్, ఎస్సై

గూడూరు: లోకసభ ఎన్నికల దృష్ట్యా వాహనదారులు నిబంధనలు పాటించాలని తహసీల్దార్ శ్వేత, సీఐ కె.బాబూరావు అన్నారు. మండలంలోని భూపతిపేట ఫారెస్టు చెక్ పోస్టు వద్ద ఎన్నికల కోడ్‌దృష్ట్యా కొత్తగా చెక్‌పోస్టును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్ నగేష్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ఉప్పలయ్య, అధ్యక్షుడు

మరిపెడ రూరల్: తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా కొండ ఉప్పలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా ముత్తయ్య, కార్యదర్శిగా యాదగిరి, సహాఉపాధ్యక్షులు ఎల్లయ్య, భిక్షం, కోశాధికారి ఎడెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా వెంకన్న, సుంకరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా కామిడ్ల వెంకన్న, సైదులు, పాపయ్య, బిక్కు, రాములు, కొండ వెంకన్న, ఇస్తారి, మక్బూల్ ఎన్నికయ్యారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి

కేసముద్రం: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా, ప్రతి ఒక్కరూ సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ అన్నారు. సోమవారం రాత్రి ఇనుగుర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రజలకు, వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంయమనం పాటించాలన్నారు.

ఎంపీఓపై దాడి సరికాదు



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

తొర్రూరు: విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయడం సమంజసం కాదని ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ శ్రావణ్‌కుమార్‌పై ఎంపీపీ దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉద్యోగులను రాజకీయ నాయకులు ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. వారిని స్వేచ్ఛగా పని చేసుకోనివ్వాలని సూచించారు. ఎంపీఓపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ గౌస్, సూపరింటెండెంట్ గోపాల్‌రావు, ఏపీఓ మధు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఫ్‌డీఓ వెంకన్నపై చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: భూకబ్జాలకు పాల్పడుతున్న ఇల్లెందు అటవీశాఖ డివిజనల్ అధికారి కర్ణావత్ వెంకన్నపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్ సోమవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 274 బీసీ కాలనీలో తమ తాతలకు 16ఎకరాల భూమి 1974వ సంవత్సరం నుంచి 38/ఇ, టెనెన్సీ యాక్ట్ ద్వారా సంక్రమించి ఉందన్నారు. ఎఫ్‌డీఓ కర్ణావత్ వెంకన్న తన అంగబలంతో, అధికారుల అండదండలతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి తన భార్య కర్ణావత్ రాధాబాయి పేరు మీద తమ తాతల వారసత్వ భూమి 1.20 ఎకరాలను పట్టా చేయించుకున్నాడని పేర్కొన్నారు. ఆ భూమిలో నుంచి దాదాపు 20గుంటల భూమిలో ఇంటిని నిర్మించుకుని, మిగతా భూమిని ప్లాట్లుగా చేసి అమ్ముకున్నాడన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఎఫ్‌డీఓపై చర్య తీసుకుని, ఉద్యోగం నుంచి సస్పెన్షన్ చేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

ఎరుకల హక్కుల సాధనకు కృషి

తొర్రూరు: ఎరుకల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ కోరారు. ఎరుకల సంఘం 68వ వార్షికోత్సవం సోమవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించారు. శైలజ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో నాగమణి, సావిత్రి, మానస, రమ, జ్యోతి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మరిపెడ రూరల్: మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎడెల్లి వెంకన్న(50) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉన్నలయ్య డిమాండ్ చేశాడు.

గొప్ప కమ్యూనిస్టు నాయకుడు వెంకటయ్య

తొర్రూరు రూరల్: గొప్ప కమ్యూనిస్టు నాయకుడు వై.వెంకటయ్య అని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల వీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని గోపాలగిరి గ్రామంలో వెంకటయ్య వర్ధంతి వేడుకల్లో భాగంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురవి: మండల కేంద్రంతోపాటు తిర్మలాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో 11 కేవీ ఫీడర్‌లో చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టనున్న క్రమంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

బీజేపీలో చేరిక



గార్ల: ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గార్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20కుటుంబాలు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను, రాము, దేవా, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాసంక్షేమం

మరిపెడ రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని పార్టీ వీరారం గ్రామ అధ్యక్షుడు హరిసింగ్ అన్నారు. మండలంలోని వీరారం ఒడ్డెర కాలనీలో ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లకు రూ.5లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి రోడ్డు నిర్మాణ పనులను మల్సూర్, కొప్పుల గోపి, శీలం ఉప్పలి, దాసిరి మునేష్, అల్లి వినోద్‌లతో కలిసి సోమవారం హరిసింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర వెంకన్న, రామచంద్రు, బొల్లం కొమురయ్య, బుర్ర నవీన్, గోగుల సైదులు, అల్లి వీరభద్రం, నేతకాని కన్నయ్య పాల్గొన్నారు.

బద్రినారాయణకు పితృవియోగం



మహబూబాబాద్ రూరల్: పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ (90) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, తదితరులు సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఇండియా ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం



మహబూబాబాద్ అర్బన్: కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని తాజ్‌హోటల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ బ్లింక్ విండ్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి జాతీయ స్థాయిలో ఇండియా ఎక్సలెన్స్ అవార్డును ఆదివారం బాలీవుడ్ నటి అమృతరావు చేతుల మీదుగా డాక్టర్ పరికిపండ్ల అశోక్ అందుకున్నారు.

ఎంపీడీఓకు వినతి

నర్సింహులపేట: ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు విధులు, బాధ్యతలు కేటాయించాలని సోమవారం ఎంపీడీఓ శ్రీనుకు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు. పరశురాములు, మాణిక్యం, వీరన్న, లింగ్యానాయక్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

కేసముద్రం: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ఇంటికన్నె గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై వంశీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అమరాజు చంద్రయ్య(63) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఆగమ్మ, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైలులో వృద్ధుడి మృతి

డోర్నకల్: మణుగూరు నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్‌లో సోమవారం గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. కొత్తగూడెం నుంచి తెల్లవారుజామున బయలుదేరిన రైలులో సుమారు 70 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధుడు అచేతన స్థితిలో పడి ఉండటం గమనించిన ప్రయాణికులు డోర్నకల్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. రైలు డోర్నకల్ చేరుకున్న తరువాత వృద్ధుడిని రైలు నుంచి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. కాగా మృతుడు మహబూబాబాద్‌లోని జగన్‌కాలనీలోని ఫైజాబాబాగా గుర్తించినట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతున్న వివాహిత..

చెన్నారావుపేట: చికిత్స పొందుతున్న వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని చెరువుకొమ్ము తండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన భూక్య ఝాన్సీకి(22) మహబూబాబాద్ జిల్లా గంగారం మండల తిరుమలగండికి చెందిన ఓ యువకుడితో వివాహం జరిగింది. కొంతకాలంగా ఝాన్సీ కడుపు నొప్పితో బాధపడుతుంది. ఈనెల 11న పుట్టింటికి వచ్చిన ఝాన్సీ కడుపు నొప్పి ఎక్కువ కావడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గూడ అరుణ్‌కుమార్ తెలిపారు.

రామానుజపురంలో వ్యక్తి..

దంతాలపల్లి: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి పురుగుల మందు ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన బయ్య ఉప్పలయ్య (50)కు మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన ఐలమ్మతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహ జరిగింది. వివాహ అనంతరం ఉప్పలయ్య తన అత్తగారి ఇంటి వద్దే స్థిరపడ్డాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు మహేష్, హరీష్ ఉన్నారు. ఈ క్రమంలో ఉప్పలయ్య వ్యవసాయంతోపాటు గొర్రెల పెంపకం చేపడుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు సంవత్సరాల క్రితం తన పెద్ద కుమారుడు మహేష్ క్యాన్సర్‌తో మృతిచెందాడు. ఇదే క్రమంలో తన భార్యకు మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడంతో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో అప్పు చేసి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 20 రోజుల క్రితం ఆపరేషన్ చేయించాడు. ఈ క్రమంలో కుమారుడి మృతి, భార్య అనారోగ్య కారణం, ఆర్థిక సమస్యలతో మనోవేదన చెందిన ఉప్పలయ్య.. శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కాగా, కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం వీధిలో పడింది. ఈ ఘటనపై కుమారుడు హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

యువకుడిపై దాడి

డోర్నకల్: తన కుమారుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారంటూ ఓ మహిళ డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సోమవారం ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. చాప్లాతండా పరిధిలోని మాన్యతండాకు చెందిన బానోత్ గణేశ్ ఈనెల 15న తన బంధువు దశదిన కర్మకు వెళ్లి రాత్రి 7.30 గంటలకు మాన్యాతండాలోని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో గణేశ్‌పై వాంకుడోత్ కిషన్, బాలాజీ, వీరన్న, భూక్యా విలన్ దాడి చేసి కిషన్ ఇంటికి తీసుకెళ్లి బంధించారు. విషయం తెలుసుకున్న గణేశ్ సోదరుడు పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు కిషన్ ఇంటికి వచ్చి గణేశ్‌ను 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గణేశ్ తల్లి చిట్టి ఆదివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు. తనను ప్రేమించాలని గణేష్ వేధిస్తున్నట్లు మాన్యాతండాకు చెందిన వాంకుడోత్ సింధు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపాడు. ప్రేమ వ్యవహారంతోనే గణేశ్‌పై దాడి చేశారని ఎస్సై పేర్కొన్నాడు.

వృథాగా పోతున్న పెద్దచెరువు నీరు

తూము తెరిచిన గుర్తు తెలియని వ్యక్తులు



గార్ల: మండలంలోని పుల్లూరు పెద్దచెరువులో చేపలు పట్టేందుకు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం తెల్లవారుజామున చెరువు తూములు తీయడంతో నీళ్లు వృథాగా పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దచెరువు నీళ్లు పుల్లూరు పంచాయతీలోని 14 గ్రామాల పశువులు, గొర్రెలు, మేకల దాహార్తి తీర్చేందుకు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఈ చెరువులో నీళ్లు ఉంటేనే గ్రామాల్లోని బావుల్లో సైతం నీళ్లు ఉంటాయన్నారు. తూములు తీశారని ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించునే నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు తూములను తీసిన వ్యక్తులపై సంబంధిత ఇరిగేషన్ అధికారులు చర్య తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.